# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 245 | పేజీలు 10 | వెల 4/- | బుధవారం 27 ఆగష్టు 2025


# లక్ష లక్ష్యంగా.. ఒక్క కుటుంబం – ఒక్క ఉద్యమం!

## వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూయర్ విజన్‌తో సీఎం చంద్రబాబు బ్యాంకర్లకు సరికొత్త మార్గదర్శనం

- ద్వాక్రా మహిళలకు బ్యాంకింగ్ బలంతో భవిష్యత్
- యువత కోసం 5 ఇన్నోవేషన్ హబ్‌లు
- అమరావతిని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యం
- బలహీన వర్గాలకు బాసటగా బ్యాంకులు
- ఎంఎస్ఎంఈ పార్కుల్లో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం
- కౌలు రైతులకు ముందస్తు ఫైనాన్షియల్ సపోర్ట్
- పేద విద్యార్థులకు ఫారిన్ ఎడ్యుకేషన్‌కు రుణాలు
- బ్యాంకింగ్ ద్వారా బడుగు వర్గాలకు బలవంతం
- స్టార్టప్ ఇండియాలో ఏపీ కొత్త ఒరవడి
- లాజిస్టిక్స్ రంగం.. పెట్టుబడులకు నూతన ద్వారం
- పీ4లో బ్యాంకుల పాత్ర కీలకం
- ఎస్ఎల్బీసీ సమావేశంలో సీఎం చంద్రబాబు



*"రైతుల భవిష్యత్తు ఖరీఫ్ సీజన్‌కే కాదు... మీరు తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది," అని బ్యాంకర్లను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రుణాల తాలూకు సమయానుకూలత, లక్షల మంది మహిళా పారిశ్రామిక వేత్తల కలలను సాకారం చేసే వ్యూహం, బలహీన వర్గాల అభివృద్ధికి ఆర్థిక అండ, నైపుణ్యాభివృద్ధి, ఇన్నోవేషన్ హబ్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్టు, లాజిస్టిక్స్ విస్తరణ... ప్రతి అంశంలో బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. 'వన్ ఫ్యామిలీ – వన్ ఎంటర్‌ప్రెన్యూర్' వంటి మార్గదర్శక విధానాల్ని పటిష్టంగా అమలు చేయాలంటే బ్యాంకింగ్ వ్యవస్థ ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు."*

## మంగళగిరి గర్వం సాదియా అల్మాస్!

- కోస్టారికాలో కాంస్య పతకంతో భారత పతాకం రెపరెప
- 57 కిలోల జూనియర్ విభాగంలో విశ్వ స్థాయిలో కాంస్యం
- అంతర్జాతీయ వేదికపై భారత్‌కు పేరు తెచ్చిన యువ క్రీడాకారిణి
- మంత్రి లోకేష్ నుంచి ప్రత్యేక అభినందనలు

**అమరావతి, ఆగష్టు 26(ఎల్లో సింగం):**

కోస్టారికో వేదికగా నిర్వహించిన ఐపీఎఫ్ వరల్డ్ క్లాసిక్ సబ్ జూనియర్ & జూనియర్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ లో మంగళగిరికి చెందిన క్రీడాకారిణి సాదియా అల్మాస్ తన ప్రతిభతో దేశ నామాన్ని దూసుకొచ్చారు. 57 కిలోల మహిళల జూనియర్ విభాగంలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకొని, అంతర్జాతీయ వేదికపై భారతదేశ పతాకాన్ని రెపరెపలాడించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆమెను అభినందిస్తూ గర్వకరమైన ప్రకటన విడుదల చేశారు. "సాదియా అల్మాస్ విజయం భారతదేశానికి మాత్రమే కాదు, మంగళగిరి ప్రజలందరికీ గర్వకారణం. ఆమె అంకితభావం, కృషి యువతకు ప్రేరణగా నిలుస్తుంది" అని మంత్రి పేర్కొన్నారు.

అల్మాస్‌ను అన్ని విధాలుగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. "ఈ విజయం ప్రారంభం మాత్రమే, భవిష్యత్తులో సాదియా మరిన్ని అంతర్జాతీయ పురస్కారాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నా" అని నారా లోకేష్ అన్నారు.



అంతర్జాతీయ వేదికపై సాధించిన ఈ ఘనతతో సాదియా ఆల్మాస్ పేరు ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఆమెను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురుస్తోంది.

## విశ్వాసం, పెట్టుబడులకు రక్షణ సీఎం చంద్రబాబు

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి, ఆగష్టు 26(ఎల్లో సింగం): మతపరమైన విశ్వాసాలను గౌరవిస్తూ, పెట్టుబడులను రక్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిన తీరునే అసలైన నాయకత్వం అని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రశంసించారు. తిరుపతిలో ఒబెరాయ్ హోటల్స్ అంశంలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయం, ఆయన దూరదృష్టిని ప్రతిబింబిస్తోందని మంత్రి అన్నారు. "ఇది పాలనా పరిపక్వతకు, పెట్టుబడిదారుల నమ్మకాన్ని నిలబెట్టుకునే నైపుణ్యానికి నిదర్శనం" అని లోకేష్ పేర్కొన్నారు. ఒకవైపు ప్రజల మనోభావాలను పరిరక్షిస్తూ, మరోవైపు ఆర్థిక అభివృద్ధికి అడుగులు వేయడం చంద్రబాబులోని నాయకత్వ వైశిష్ట్యమని ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ వివరించారు.






వినాయక చవితి పండుగను పురస్కరించుకొని సెప్టెంబర్ 27 (బుధవారం) నాడు సెలవు ప్రకటించబడింది. దీంతో గురువారం (28వ తేదీ) 'ఎల్లో సింగం' పత్రిక విడుదల ఉండదు. పత్రిక శుక్రవారం (29వ తేదీ) పునరుద్ధరణ అవుతుంది.
పండుగ సమయాన్ని కుటుంబంతో ఆనందంగా గడపండి. మీకు.. మీ కుటుంబ సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు!

## స్మార్ట్ కార్డుతో స్మార్ట్ పంపిణీ

- అక్రమాలకు చెక్, ప్రజలకు న్యాయం
- పారదర్శక పౌర సరఫరా కోసం కొత్త అడుగు
- నెల్లూరులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం
- మంత్రి నారాయణ చేతుల మీదుగా పంపిణీ





# లక్ష లక్ష్యంగా.. ఒక్క కుటుంబం - ఒక్క ఉద్యమం!


## వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూయర్ విజన్‌తో సీఎం చంద్రబాబు సరికొత్త మార్గదర్శనం

- **డ్వాక్రా మహిళలకు బ్యాంకింగ్ బలంతో భవిష్యత్**
- **యువత కోసం 5 ఇన్నోవేషన్ హబ్‌లు**
- **అమరావతిని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యం**
- **బలహీన వర్గాలకు బాసటగా బ్యాంకులు**
- **ఎంఎస్ఎంఈ పార్కుల్లో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం**
- **కౌలు రైతులకు ముందస్తు ఫైనాన్షియల్ సపోర్ట్**
- **పేద విద్యార్థులకు ఫారిన్ ఎడ్యుకేషన్‌కు రుణాలు**
- **బ్యాంకింగ్ ద్వారా బడుగు వర్గాలకు బలవంతం**
- **స్టార్టప్ ఇండియాలో ఏపీ కొత్త ఒరవడి**
- **లాజిస్టిక్స్ రంగం.. పెట్టుబడులకు నూతన ద్వారం**
- **పీ4లో బ్యాంకుల పాత్ర కీలకం**
- **ఎస్ఎల్బీసీ సమావేశంలో సీఎం చంద్రబాబు**

**అమరావతి, ఆగష్టు 26(ఎల్లో సింగం):**
వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూయర్ విధానంలో భాగంగా లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 8వ తేదీన జరగబోయే మహిళా దినోత్సవం నాటికి లక్ష మంది. మహిళా పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దినట్లుగా ప్రకటన చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని... దీనికి బ్యాంకర్లు పూర్తిగా సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో 232వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది, వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, డ్వాక్రా గ్రూపులకు రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే ఏయే రంగాల్లో సహకారం కావాలనే అంశాన్ని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గతంలో వన్ ఫ్యామిలీ... వన్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ అంటూ ప్రమోట్ చేశాం, ఇప్పుడు వన్ ఫ్యామిలీ... వన్ ఎంటర్ ప్రెన్యూయర్ అనే నినాదంతో పని చేస్తున్నాం.. దీంట్లో భాగంగా మహిళలకు పెద్ద పీట వేయాలని నిర్ణయించాం. వచ్చే ఏడాది మార్చి 8వ తేదీ నాటికి లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా కార్యాచరణ సిద్ధం చేశాం. దానికి బ్యాంకర్లు సహకరించాలి. బ్యాంకులు అందించే సహకారాన్ని అందుకుని ఏపీ డ్వాక్రా మహిళలు ప్రగతి పథాన నడుస్తున్నారు. ఇప్పటికే మహిళలు వివిధ రంగాల్లో వ్యాపారాలు చేస్తున్నారు. స్వయం ఉపాధి పొందుతున్నారు. వారికి మరింత తోడ్పాటు ఇచ్చే విధంగా వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానాన్ని వారికి వర్తింప చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగా 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. వీటిల్లో వీలైనంత మేరకు మహిళలకు అవకాశం ఇస్తాం. ద్వారా మహిళలకు బ్యాంకర్లు ఏ విధంగా సహకరించారో.. దీనికి బ్యాంకర్లు సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు.

### ఇన్నోవేషన్ కేంద్రాలకు... బ్యాంకర్లు అనుసంధానమవ్వాలి

యువత, మహిళ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించాం. ఇప్పటికే అమరావతిలో ప్రధాన కేంద్రం పనిచేయడం మొదలైంది. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, అనంతపురం, తిరుపతి వంటి చోట్ల ఐదు ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. అలాగే వీరికి నాలెడ్జ్, ఎడ్యుకేషన్ పార్టనర్లు ఉంటారు. దీనికి



బ్యాంకర్ల నుంచి సహకారం ఉండాలి. ఫలితాలు వచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నాం. ఐదు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోయే ఇన్నోవేషన్ హబ్లకు ఆయా ప్రాంతాల్లో ఉండే బ్యాంకుల ప్రతినిధులను అనుసంధానించాలి. ఇది స్టార్టప్లకు, నైపుణ్యాభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణలకు సహకారం అందించే దిశగా ఆలోచనలు చేయాలి. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను, విదేశీ విద్యను అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నాం. యువత భవిష్యత్తు బంగారుమయం కావాలంటే విద్యకు ప్రాధాన్యమివ్వాలి. నాణ్యమైన విద్యను అందించడంతోపాటు... ఉన్నత విద్య, విదేశీ విద్యను పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ఉన్నత విద్యకు సహకరించేలా బ్యాంకర్లు తమ వంతు పాత్ర పోషించాలి. తక్కువ వడ్డీలతో రుణాలివ్వడం.. తక్కువ మొత్తాలతో అప్పు తీర్చే వెసులుబాటు కలిగించాల్సిన అవసరం ఉందని సీఎం వివరించారు.

### ప్రజల కోసం... పేదల కోసం...

"బ్యాంకర్ల సమావేశాలు అర్థవంతంగా జరగాలి. ఫలితాలిచ్చేలా ఉండాలి. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలి. రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు. ఖరీఫ్ సీజన్లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయింది. ఈ పాటికే రైతులకు రుణాలు ఇవ్వాల్సి ఉంటుంది. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదు. ప్రస్తుతం ప్రపంచం అంతా వేగంగా మారిపోతోంది. బ్యాంకర్లూ మారాలి. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చింది. నెక్స్ట్ జనరేషన్ ఆఫ్ రిఫార్మ్స్ రావాలి. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించేలా కాకుండా... ప్రోత్సహించేలా ఉండాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోంది. ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరు, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలనూ చేపట్టాలి. దీంట్లో భాగంగానే ప్రభుత్వం పీ4 కార్యక్రమం చేపట్టింది. ఇందులో బ్యాంకర్లూ భాగస్వాములు కావాలని సీఎం చంద్రబాబు కోరారు.

### రవాణా రంగానికి ఆసరాగా నిలవండి

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వేగంగా చేపడుతున్నాం. పెద్ద ఎత్తున లాజిస్టిక్స్ ప్రాజెక్టులు తెచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పారిశ్రామిక కారిడార్లు, అన్ని రకాల రవాణా సౌకర్యాలకు సంబంధించిన భారీ ప్రాజెక్టులు చేపట్టబోతున్నాం. దుగరాజపట్నం పోర్టు రాబోతోంది. కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాం. ఏపీకి అతి పెద్ద తీర ప్రాంతం ఉంది. లాజిస్టిక్స్ రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయి. లాజిస్టిక్స్ సౌకర్యాలను మరింత విస్తరించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తున్నాం. లాజిస్టిక్స్ వ్యయం ప్రస్తుతం 14 శాతంగా ఉంది. లాజిస్టిక్స్ వ్యయం సింగిల్ డిజిట్కు తగ్గించేలా ఇన్ఫ్రా ప్రాజెక్టులు రావాలి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయల కల్పనలో పీపీపీ పద్దతిలో పెద్ద ఎత్తున ప్రాజెక్టులు చేపట్టబోతున్నాం. అవసరమైతే దీనికి వయబులిటి గ్యాప్ ఫండింగ్ ఇస్తాం. దీనికి ఐఐఎఫ్సీఎల్ వంటి ఆర్థిక సంస్థలు, బ్యాంకర్లు సహకరించాలి. ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఫండింగ్ ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు.

### అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్

ఏపీ రాజధాని అమరావతిలో బ్యాంకులు తమ ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవాలి. బ్యాంకులన్నీ కలిసి ఫైనాన్షియల్ డిస్ట్రిక్టు ఏర్పాటు చేయండి. క్వాంటం వ్యాలీ సేవల్ని కూడా వినియోగించుకోండి. ఆర్థిక లావాదేవీల భద్రత ఇప్పుడు కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో క్వాంటం వ్యాలీ సేవలు ఉపకరిస్తాయి. అమరావతిలో ఐకానిక్ భవనాలు నిర్మించండి. బ్యాంకులకు అవసరమైన భూమిని కేటాయిస్తాం. రెండేళ్లలో అమరావతిలో బ్యాంకులు తమ కార్యాలయాలను నిర్మించాలి. బ్యాంకుల బ్యాక్ ఎండ్ సర్వీసులను ఇక్కడి నుంచే అందించాలి. అమరావతిలో రైతుల రిటర్నబుల్ ప్లాట్లకు రుణాలిచ్చేందుకు బ్యాంకులు మందుకు రావాలి. వారిని ఎలాంటి ఇబ్బందులు పెట్టొద్దమని సీఎం చంద్రబాబు సూచించారు.

### బడుగులకు అండగా ఉండాలి

కౌలు రైతులకు రుణాలివ్వాలి. బడుగులు అన్ని రకాలుగా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటారు. వారికి ఆర్థికపరమైన అండ కూడా తక్కువగా ఉంటుంది. అలాంటి వారికి ప్రభుత్వం అండగా ఉండడంతోపాటు.. బ్యాంకర్లు కూడా సహకరించాలి. బీసీ కార్పొరేషన్, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం వచ్చే దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలి. పీఎం సూర్యఘర్ వంటి పథకాన్ని అత్యంత ప్రాధాన్యతాంశంగా గుర్తించాం. దీనికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సహకరించాలి. సిబిల్ స్కోర్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని నిబంధనలు చెబుతున్నాయి, దీన్ని బ్యాంకర్లు పరిగణనలోకి తీసుకోవాలి. స్టార్టప్ ఇండియా, ముద్రా యోజన, పీఎంఈజీపీ, ఎఫ్ఎంఈ, స్వానిధి పథకాల్లో బడుగులకు ప్రాధాన్యమివ్వాలని సీఎం చంద్రబాబు కోరారు.

### వివిధ రంగాల్లో రుణాలిలా...

232వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో వివిధ రంగాలకు బ్యాంకర్లు ఇచ్చిన రుణాలను వివరించారు. పెట్టుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ఎంత వరకు పురోగతి సాధించారనే అంశంపై సమీక్షించారు, మొత్తంగా వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా అన్ని రంగాలకు కలిపి రూ.2,47,919 కోట్ల మేర రుణాలను బ్యాంకులు ఇచ్చాయి. ఇందులో వ్యసాయ రంగానికి రూ.94,666 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.49,831 కోట్లు, ఇతర రంగాలకు రూ. 1,00,278 కోట్ల మేర రుణాలను ఇచ్చారు. దీంట్లో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు రూ.985 కోట్ల రుణాల్ని మంజూరు చేశారు. ఆర్థిక ప్రమాణాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో బ్యాంకులు బాగా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు చెప్పారు.. సేద్యానికి ముందుగానే రైతులకు రుణ వితరణ జరగాలన్న సీఎం అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను, మచిలీపట్నంలో ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరుతో పార్కు మెమోరియల్ ఏర్పాటు చేస్తాం. ప్రభుత్వం రెండెకరాల భూమి కేటాయిస్తే ఆ పనులు పూర్తి చేస్తామని నాగరాజు ప్రకటించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఎస్ఎల్బీసీ ఛైర్మన్ నితీష్ రంజన్, సీడ్బీ సీఎండీ మనోజ్ మిట్టల్, ఎగ్జిమ్ బ్యాంక్ ఎండీ హర్ష బంగారి, కెనరా బ్యాంక్ ఎండీ సత్యనారాయణ రాజు, పంజాబ్ నేషనల్ ఎండీ అశోక్ చంద్ర, ఇండియన్ బ్యాంక్ ఎండీ బినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుతో అక్రమాలకు చెక్

- ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రంలో పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ
- నిత్యవసర సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకే స్మార్ట్ కార్డులు పంపిణీ
- నెల్లూరులో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు ఎల్లో సింగం ప్రతినిధి

ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యుహాత్మకంగా ముందుకు అడుగులు వేస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారు తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 48వ డివిజన్ పొర్లుకట్ట వద్ద మంత్రి నారాయణ మంగళవారం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు .. ముందుగా డివిజన్లకు విచ్చేసిన మంత్రి నారాయణ కు టిడిపి శ్రేణులతో పాటు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా చంద్రబాబునాయుడు పాలనసాగుతోంద న్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు ఇచ్చే నిత్యావసర సరుకుల పంపణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశ పెట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాలకు ఉచిత స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. ముందుగా తొమ్మిది జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కృష్ణా, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఇస్తున్నామని, త్వరలోనే మిగతా అన్ని జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు.

నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 28 వార్డులలో, 69 రేషన్ షాపుల ద్వారా ప్రజలకు బియ్యం మరియు ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశముల ప్రకారం ఆగష్టు నెల 25వ తేది నుండి పాత రేషను కార్డులు స్థానంలోనే స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. 25 వ తేది నుండి 31 వరకు ఇంటింటికీ స్మార్ట్ కార్డులు పంపిణీ జరుగుతుందని, ఇంటింటికీ స్మార్ట్ కార్డులు పంపిణీ జరుగుతుందని సెప్టెంబర్ 1 వ తారీఖు తరువాత రేషన్ షాపుల వద్ద పంపిణీ చేస్తామని చెప్పారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 63 వేల 419 కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. స్మార్ట్ రేషన్ కార్డులకు ఎటువంటి పైకం చెల్లించనవసరం లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు...ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్,కమిషనర్ నందన్,ఆర్డిఓ అనూష, ఏపీ స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి, డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ,మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు,48వ డివిజన్ ప్రెసెండిట్ పెంచల బాబు,ఇంచార్జ కీర్తి,బూత్ కన్వీనర్ హుసేన్ బాషా, గోపి,ఇంతియాజ్, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు..

## టీడీపీ జిల్లా కమిటీ ఏర్పాటు పై నగరంలోని క్షత్రియ కళ్యాణ మండపంలో సమావేశం

విజయనగరంఎల్లో సింగం ప్రతినిధి



సమావేశానికి విచ్చేసిన త్రీ మెన్ కమిటీ సభ్యులు మంత్రి వాసంశెట్టి సుభాష్, శాసన మండలి మాజీ చైర్మన్ ఫరూక్, ఎమ్మెల్యే గణబాబు.పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు.హాజరైన టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు.విజయనగరంజిల్లా పార్లమెంట్ టీడీపీ విస్తృతస్థాయి సమావేశం లోకార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కామెంట్స్టీడీపీ అధినాయకత్వం ఆదేశాలు గౌరవించడం మన బాధ్యత ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలకు విలువ సముచితం అనుబంధ కమిటీలు, కులసంఘాల కమిటీల భర్తీపై పార్టీ దృష్టిపెట్టింది పనిచేసేదెవరో.. మాటలు చెప్పేదెవరో అధినాయకత్వానికి బాగా తెలుసు కష్టపడిన వారికి ఎప్పటికీ అన్యాయం జరగదు....కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్


## శృంగవరపుకోట నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 26 :-



శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న 145 గ్రామ పంచాయతీల ప్రజలకు ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు శృంగవరపుకోట శాసనసభ్యురాల కోళ్ల లలిత కుమారి, వినాయక నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మంగళవారం ఎల్ కోట మండల కేంద్రంలో గల టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యంతో కలకాలం వర్ధిల్లాలని ఆ గణనాథుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు అలానే ప్రజలు కూడా కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మరింత త్వరగా పూర్తి చేసేందుకు మా ప్రజాప్రతినిధులకు భగవంతుడు సహకరించాలని ప్రార్థించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పేదలకు అండగా సీఎం సహాయనిధి



లబ్ధిదారులకు 2,25,462 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ రెండు చెక్కులను అందజేశారు ముఖ్యమంత్రి సహాయనిధి (%జవీ=ఖీ%) నుండి మంజూరైన చెక్కులను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో గౌడు రమేష్ కి ?1,62,000 (27వ వార్డ్ ,సాలూరు) లావుడి శ్రీనివాస శివాజీ పట్నాయక్ కి ?63,462 (21వ వార్డ్ , సాలూరు )మంజూరు చేయబడింది. మొత్తం ?2,25,462 విలువైన చెక్కులు లబ్దిదారుల చేతికి మంత్రి అందచేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు మంత్రి గుమ్మిడీ సంధ్యారాణి గారికి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఆనారోగ్య సమస్యల సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో దోహదపడిందని వారు పేర్కొన్నారు.%జవీ=ఖీ% ద్వారా ప్రజలకు సకాలంలో ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా కృషి చేస్తుందని మంత్రి గుమ్మిడీ సంధ్యారాణి గారు అన్నారు. సీఎం శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రతి వ్యక్తికి మద్దతు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.



## పిల్లల సంరక్షణ బాధ్యత తీసుకోవాలి

సీతంపేట ఆగస్ట్ 26(ఎల్లో సింగం)



మండలంలో గ్రామ స్థాయి అధికారులంతా పిల్లల రక్షణ, సంరక్షణ విషయంలో కమిటీ విధులు, బాధ్యతలు నిర్వర్తించాలని లైన్ డిపార్ట్మెంట్ లోఉన్నటు వంటి అధికారులంతా సమన్వయంతో పిల్లల పరిరక్షించాలని సిడిపిఒ బి.సింహాచలమమ్మ అన్నారు. ఐసిడిఎస్ సీతంపేట ప్రాజెక్టు పరిధిలోజామితోటలో మంగళవారం మండలస్థాయి పిల్లల పరిరక్షణ సంక్షేమ కమిటీశిక్షణ నిర్వహించారు. తొలుత బాలలసంరక్షణ జిల్లా అధికారి అల్లుసత్యనారాయణ మాట్లాడుతూపంచాయతీస్థాయిలో పిల్లల రక్షణ, సంక్షేమ కమిటీలన్నీసక్రమంగా బాధ్యతలు, విధులునిర్వహించాలని కమిటీ సభ్యులంతాసమన్వయంతో పిల్లలు రక్షణకు పాటుపడాలని అన్నారు.అలాగేబాల్యవివాహాలనుఅరికట్టాలన్నారు. కమిటీ సభ్యులు పి. శ్రీధర్ శిక్షణలో మాట్లాడుతున్న సిడిపిఒసింహాచలవమ్మమాట్లాడుతూ బాలబాలికులకు గ్రామనిస్థాయిలో ఫోక్సో చట్టం గురించి అవగాహనాలైంగిక దాడులు జరిగితే ఎలాంటి వ్యక్తిఅయినా శిక్షా అర్హుడవుతాడన్నారు. 0నుంచి 18 సంవత్సరాల్లోపు వయసు గలపిల్లలందరికీ ఫోక్సో చట్టం వర్తిస్తుందని, ఈచట్టం పటిష్టంగా ఉంటుందని తెలిపారు.అనంతరం కమిటీ సభ్యుల విధులు,సదస్సు ఏర్పాటు చేయాలని, అదే విధంగాబాధ్యతలు గురించి శిక్షణ ఇచ్చారు. శిక్షణకార్యక్రమాలు మండలంలోగలగ్రామసచివాలయంసర్పంచులు, వీఆర్వోలు, సెక్రటరీలు,మహిళా రక్షణఅధికారులు, ఎఎన్ఎం, విఒలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఔట్ ఇచ్ వర్కర్ హరికృష్ణ,అపహెరీల్డ్ ఓల్డ్ సంస్థ-ఓమ్యూనిటీసోషల్ వర్కర్- తదితరులు పాల్గొన్నారు.

# “కూటమి పాలనలో పారదర్శకంగా మెగా డీఎస్సీ- 16,347 నియామకాలు..”

- “1994 నుండి 2025 వరకూ 1,96,619 పోస్టులు భర్తీ చేసి టిటిడి రికార్డు.. “
- “24 కేసులు వేసినా మెగా డీఎస్సీ నిలిపివేయలేకపోయిన జగన్..”
- “ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వని జగన్ %-% యువతకు మోసం..”
- “పూతలపట్టు శాసనసభ్యులు డా.కలికిరి మురళీమోహన్..”

**పూతలపట్టు ఎల్లో సింగం ప్రతినిధి:**
కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీ ప్రకారం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించిందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు. మంగళవారం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని పూతలపట్టు శాసనసభ్యులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో “పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు” మాట్లాడుతూ... ప్రతి ఏడాది మెగా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్యారంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెట్టే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సులో మినహాయింపులు ఇచ్చి వారికి ప్రభుత్వం అండగా నిలిచిందని గుర్తు చేశారు. యువతకు ఉపాధి రాకుండా చూడాలనే ఉద్దేశ్యంతో జగన్ రెడ్డి 24 యేువతకు ఉపాధి రాకుండా చూడాలనే ఉద్దేశ్యంతో జగన్ రెడ్డి 24 కసులు వేసినా వాటిని తట్టుకుని మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తిచేయించిన ఘనత నారా లోకేష్‌దేనని పేర్కొన్నారు. విద్యారంగంలో నాణ్యతకు కావలసిన మౌలిక వసతులు, స్టూడెంట్-టీచర్ రేషియో కల్పించేందుకు లోకేష్ గారి నాయకత్వంలో అనేక సంస్కరణలు అమలవుతున్నాయని తెలిపారు. గత 14 నెలలుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేలా సమర్థవంతమైన మార్పులు తెచ్చామని ఆయన వివరించారు. 2014%-%19 మధ్య టిడిపి ప్రభుత్వం రెండు డీఎస్సీల ద్వారా 18,000 పైగా పోస్టులు భర్తీ చేసిందని, అలాగే చంద్రబాబు గారి హయాంలో దాదాపు 13 డీఎస్సీల ద్వారా 1.80 లక్షల పైగా టీచర్ పోస్టులు భర్తీ చేసిన చరిత్రాత్మక ఘనత ఉందని గుర్తు చేశారు. కానీ జగన్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలపాటు ఒక డీఎస్సీ కూడా ఇవ్వకుండా యువతను దారుణంగా మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. ఎన్నికలకు రెండు నెలల ముందు కేవలం 6,100 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి దగా చేశారని విమర్శించారు. టీచర్లపై పని ఒత్తిడి పెంచుతూ, అప్రయోజకమైన నిబంధనలు పెట్టి, నోటుపుస్తకాల తనిఖీ పేరుతో రాత్రివేళల్లో కూడా వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. పిఆర్సీ సాధన కోసం ఉద్యమించిన ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ చేయించడం, మద్యం దుకాణాల ముందు కాపలా పెట్టించడం వంటి అవమానకర చర్యలకు జగన్ ప్రభుత్వం పాల్పడిందని మండిపడ్డారు. ఉపాధ్యాయులను అవమానపరుస్తూ బదిలీల పేరుతో కోట్లు లాక్కున్నారని, జీతాలు కూడా సకాలంలో ఇవ్వని దుస్థితి నెలకొల్పిందని విమర్శించారు. చివరిగా, యువత భవిష్యత్తు దెబ్బతినకుండా ప్రతి ఏడాది మెగా డీఎస్సీ నిర్వహించి విద్యారంగాన్ని గౌరవప్రదంగా తీర్చిదిద్దేది కూటమి ప్రభుత్వమే అని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ గారు స్పష్టం చేశారు.



# రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్

- స్మార్ట్ గవర్నమెంట్... స్మార్ట్ ఆలోచన
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- 13వ డివిజన్‌లో స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ





**రాజమహేంద్రవరం :ఎల్లో సింగం**
రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెడుతూ రేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేసేలా లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేయడం మంచి ఆలోచన అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే నగరంలో ఈ రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక 13వ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లోని రేషన్ షాపు సమీపంలోని వద్ద లబ్ధిదారులకు ఆ స్మార్ట్ రైస్ కార్డులను ఇంటింటికీ వెళ్లి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది తమ కూటమి ప్రభుత్వానికి వచ్చిన స్మార్ట్ ఆలోచన అని అన్నారు. గతంలో మాదిరిగా పెద్ద పుస్తకాల వలే కాకుండా ఏటిఎం, ఆధార్ కార్డుల తరహాలో రాజముద్రతో పాటు లబ్ధిదారు చిత్రం ఉండే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతోందన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ స్మార్ట్ రైస్ కార్డులను రూపొందించడం జరిగిందన్నారు. సదరు కార్డుపై ముద్రించిన క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలు, ఈకేవైసీ స్థితి, రేషన్ సరుకుల వివరాలు, కేటాయించిన పరిమాణం, రేషన్ పొందిన స్థితి, డిపో వివరాలు తెలుస్తాయన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో ఎక్కడి వారైనా... ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం నగరంలో వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారని అవన్నీ కూడా ప్రాసెస్ చేయడం జరిగిందన్నారు. అర్హులందరికీ కార్డులు ఇవ్వడం జరుగుతోందన్నారు. అయితే గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. వైకాపా జారీ చేసిన రేషన్ కార్డుల్లో వారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత కడప ఎమ్మెల్యే జగన్ ఫొటోలు ముద్రించారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అటువంటి తప్పులు చేయకుండా కేవలం రాజముద్ర, మరియు లబ్ధిదారుల ఫొటోలను మాత్రమే ముద్రించిందని అన్నారు. కాగా నగరంలో ఉన్న 83,547 కార్డులకు గాను 82,322 స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. మిగిలినవి అందుబాటులో లేకపోవడం, వేరే ప్రాంతాలకు వెళ్లడం జరిగిందన్నారు. 13వ డివిజన్ ఇన్‌ఛార్జ్ కప్పల వెలుగు కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కడలి రామకృష్ణ, మరుకుర్తి రవి యాదవ్, బొర్రా చిన్ని, నగరబోయిన రామకృష్ణ, చెల్లుబోయిన సూర్యనారాయణమూర్తి, వై దేవీప్రసాద్, కరగాని వేణు, రాయి అప్పన్నబాబు, ఈతలపాటి రవి, మల్లెల శ్రీనివాస్, మళ్ల వెంకటరాజు, సలాది ఆనంద్, మామిడి శ్రీను, బర్ల గిరిజ, కానేటి ప్రభుదాసు, కానేటి కృపామణి, చిన్ని, అధిక సంఖ్యలో మహిళలు, రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాల నిర్వాహకరులతో సీఐ సూచనలు...

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
గణపతి మండపములు ఏర్పాటు చేసుకొని గణపతి పూజలు నిర్వహించిన వారికి బొబ్బిలి పట్టణ సీఐ కటకం సతీ ష్ కుమార్ తగు సూచనలు చేశారు.
గణపతి మండపాలు ఏర్పాటు చేసిన వారు ఆన్ లైన్ లో అనుమతి తప్పని సరిగా పొందాలని తెలిపారు.అనుమతి పొందిన %ూ =% కోడ్ ను మండపాలు వద్ద ఉంచాలని అన్నారు.మండపాలకు అమర్చిన విద్యుత్ తీగలు ఎవ్వరూ అనవసరముగా ముట్టకుండా చూడాలని తెలియజేశారు.షార్ట్ సర్క్యూట్ కాకుం డా వైరు కనెక్షన్ సరిగ్గా అమర్చి ఉండేట ట్లు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.
.వేడిని ఉత్పత్తి చేసే బల్బులు,పైన కవర్ లేని హాలోజన్,లాంప్లను వాడవద్దు అని తెలిపారు. కనీసం ముగ్గురు వాలంటీర్లు రాత్రిపూట మండపంలో నిద్రించాలని అన్నారు. మండపాలు వద్ద టపాకాయ లు గాని, ఆగ్నికి కారణమగు వస్తువుల ను గాని ఉండనివ్వరాదని నిర్వాహకు లు సూచించారు. మండపాలు వద్ద జరుపు కార్యక్రమములు రోడ్లపై పోవు వారికి అసౌకర్యము కలిగించకుండా చూసుకోవాలని అన్నారు. ఒక వాలంటీ ర్ జన సమూహాలను క్రమబద్ధీకరించు నట్లు మండపాల నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండపాలను మూయుటకు ముందు ప్రతి రాత్రి విగ్రహము వద్ద వెలిగించి వున్న నూనె దీపముల విషయములో తగు జాగ్రత్తలు మండపాలను మూయుటకు ముందు ప్రతి రాత్రి విగ్రహము వద్ద వెలిగించి వున్న నూనె దీపముల విషయములో తగు జాగ్రత్తలు తీసుకోవాల ని తెలిపారు. మండపము దగ్గరలో ఎలాంటి వాహనా లు పార్కింగ్ చేయకుండా మండ పాల నిర్వాహకులు జాగ్రత్త లు తీసుకోవా లని సూచించారు. నిబంధనలకు అనుగు ణంగా లౌడ్ స్పీకర్లను ఖచ్చితంగా రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు వినియోగిం చరాదని అన్నారు. మండపాలు వద్ద ఇసుక బస్తాలను నీటి బకెట్లను ఆగ్ని నిరోధకముగా ఉంచాల ని అన్నారు.



గణపతి నిమజ్జనం సమ యములో చిన్న పిల్లలను, ఈత రాని వారిని చెరువులలో దిగనివ్వరాదని తెలియజేశారు.గణపతి నిమజ్జన సమ యంలో ఊరేగింపు లో డీజేలు వాడరా దని అన్నారు. గణపతి ఉత్సవాలు సం దర్భంగా రికార్డింగ్ డాన్స్ లు వంటి అశ్లీ ల నృత్య కార్యక్రమాలు నిర్వహించరాద ని పట్టణ సీఐ కటకం సతీష్ కుమార్ వినాయక మండపాల నిర్వాహకులు సూచించారు.లేనియెడల తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

# రాజకీయ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలు జగన్ కు లేవు: ప్రత్తిపాటి

- జగన్ కు తెలిసింది దురాలోచనలు.. విధ్వంసం..విషప్రచారమే.
- పదవులు పొందిన వారు, ప్రజలతో సేవా.. గౌరవభావాలతో వ్యవహరించి పార్టీ ప్రతిష్ఠ పెంచాలి.
- రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని కీలక పదవుల భర్తీపై పార్టీశ్రేణులు త్రిసభ్య కమిటీ ఎదుట వెల్లడించిన అభిప్రాయాలను అధిష్టానానికి తెలియచేస్తాం.
- పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశానంతరం మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి

రాజమహేంద్రవరం(ఎల్లో సింగం)
రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సహా.. అనుబంధ సంఘాలు, ఇతర కీలక పదవుల భర్తీపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకోవడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పార్టీ అధినాయకత్వం నియమించిన త్రిసభ్య కమిటీలో సభ్యులైన మంత్రి కొలుసు పార్థసారథి, సీనియర్ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, తాను నేడు స్థానిక పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులతో కీలక సమావేశం నిర్వహించామని, వినాయక చవితి తర్వాత పార్టీ అధిష్టానం తన నిర్ణయాలు వెలువరిస్తుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.రాజమహేంద్రవరం పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశానంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. 17 అనుబంధ సంఘాలు, 54 కులసంఘాలకు నూతననియామకాలు ఉంటాయన్నారు. పార్టీకోసం కష్టపడినవారికి న్యాయం చేస్తూ, పదవులకు వన్నెతెచ్చేవారిని, పార్టీ గౌరవం పెంచి, ప్రజలతో సేవాభావంతో వ్యవహరించి పార్టీ ప్రతిష్ఠ పెంచేవారికే పదవుల్లో తగిన ప్రాధాన్యత ఉంటుందని ప్రత్తిపాటి తెలిపారు.ప్రభుత్వపథకాలపై ప్రజల్లోదురభిప్రాయం కలిగించాలన్నదే జగన్ ఆలోచనజగన్ అధికారంలోకి వస్తూనే ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించే ప్రజావేదికను కూల్చేసి, విధ్వంసపాలనకు శ్రీకారం చుట్టాడు. తన అనాలోచిత విధానాలతో రాష్ట్రాన్ని కోలుకోలేనివిధంగా దెబ్బతీశాడు. ఇప్పుడేమో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై దుష్ప్రచారం చేస్తూ, ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో దురభిప్రాయం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన వారిలో ఏ మాజీ ముఖ్యమంత్రి ప్రవర్తించని విధంగా జగన్ తీరు ఉందన్నారు. దురాలోచనలతో, విధ్వంసం, విషప్రచారం చేయాలనుకునే మాజీ ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో ఉండరని, ఆయన ఆలోచనలన్నీ ప్రజావ్యతిరేకంగానే ఉంటాయని ప్రత్తిపాటి తెలిపారు. ఒక రాజకీయ నాయకుడికి, రాజకీయ పార్టీని నడిపించే వ్యక్తికి ఉండాల్సిన ఒక్క లక్షణం కూడా జగన్ కు లేదని మాజీమంత్రి తేల్చిచెప్పారు.

మోదీ, పవన్ కల్యాణ్ లు చంద్రబాబుకు అండగా ఉండి రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తుంటే, జగన్..వైసీపీనేతలు నష్టం చేయడంపై ఆలోచిస్తున్నారు

చంద్రబాబుగారు తనకున్న విశ్వసనీయత.. అనుభవం.. దూరదృష్టి... పట్టుదలతో కేంద్రప్రభుత్వం, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహాయసహకారాలతో సూపర్ –6 ను విజయవంతంగా అమలుచేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మోదీ, పవన్ కల్యాణ్ లు రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తుంటే, ఈ రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి, వైసీపీనేతలు రాష్ట్రానికి, ప్రజలకు ఎలా నష్టం చేయాలా అని ఆలోచిస్తున్నారని, వారు ఇప్పటికైనా పిచ్చిమాటలు, విషప్రచారం కట్టిపెట్టి తమ పద్ధతి మార్చుకుంటే మంచిదని ప్రత్తిపాటి హితవుపలికారు. కూటమిప్రభుత్వంలో అవినీతికి స్థానం లేదని, అధికారులు.. ప్రజాప్రతినిధుల పనితీరును ముఖ్యమంత్రి ఎప్పుడూ గమనిస్తూనే ఉంటారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రత్తిపాటి స్పష్టంచేశారు.





# నిమజ్జనానికి అంతా సిద్ధం..

## ఏర్పాట్లు పర్యవేక్షించిన కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి, ఆగస్టు 26 :(ఎల్లో సింగం)
వినాయక సాగర్ లో నిమజ్జనానికి జరుగుతున్న అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. వినాయక సాగర్ లో జరుగుతున్న ఏర్పాట్లను పోలీస్, నగరపాలక సంస్థ, తుడా అధికారులతో కమిషనర్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జనానికి వినాయక సాగర్ లో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పిల్లలు పెద్దలు అందరూ వచ్చి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా నిమజ్జనం చేసేందుకు తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే వారందరూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే ఆయా మార్గాల్లో రద్దీ లేకుండా, సాగర్ వద్ద సాఫీగా నిమజ్జనం చేసేందుకు వీలుంటుందని అన్నారు. విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లు ఏర్పాటు చేస్తున్నామని, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంచామని అన్నారు. తెప్పలను కూడా పరిశీలించాలని అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, మానిటర్ల ద్వారా సిబ్బంది నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. నిమజ్జనానికి వచ్చే వారు సూచించిన మార్గాల్లో వచ్చి వెళ్లాలని అన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని చవితి వేడుకలు విజయవంతం చేయాలని అన్నారు. ప్రజలందరూ అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈఈ రవీంద్ర, డీఎస్పీ భక్తవత్సలం, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈలు రమణ, లలిత, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, నిమజ్జన కమిటీ చైర్మన్ సామంచి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# గుంటూరు ఫినిక్స్ మాల్ వద్ద మట్టి గణపతి విగ్రహాల

## పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ .... “ప్లాస్టిక్ గణపతులను వదిలి, సహజ పదార్థాలతో తయారైన మట్టి విగ్రహాలను ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా మన పర్యావరణాన్ని రక్షించవచ్చుని, ప్రతి చిన్న ప్రయత్నం ప్రకృతి కోసం పెద్ద మార్పు తెస్తుందన్నారు. పండుగ సమయంలో ఈ విధమైన ప్రయత్నాలు భవిష్యత్తు తరాల కోసం స్ఫూర్తిదాయకంగా ఉంటాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీల, తులసి యోగేష్, దాసరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# విపిఆర్ నివాసంలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ అర్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు




నెల్లూరు (ఎల్లో సింగం)
నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్ల ఆధ్వర్యంలో యువ నాయకులు డాక్టర్ అర్జున్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టిడిపి ముఖ్య నాయకులు అభిమానుల సమక్షంలో వేమిరెడ్డి దంపతులు యువ నాయకులు డాక్టర్ అర్జున్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. యువ నాయకులు డాక్టర్ అర్జున్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వారు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మురళి సుప్రజ, బుచ్చిరెడ్డిపాలెం టిడిపి అర్బన్ రూరల్ మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్ గార్లతోపాటు బుచ్చి పట్టణ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడటం మా ప్రథమ కర్తవ్యం

**- ఏడుకొండలను అన్యాక్రాంతం కానివ్వం**
**- టీటీడీపై విష ప్రచారాన్ని ఖండిస్తున్నాం**
**- టిటిడి భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించింది మీరు కాదా ?**
**- దేవలోక్ యాజమాని అజయ్ కుమార్ ను బెదిరించి భూములను బలవంతంగా లాక్కుంది మీరు కాదా ?**
**- మీ పాలనలో ప్రైవేట్ వ్యక్తులకు భూకేటాయింపులు చేయకపోతే ఈరోజు సమస్యే లేదు కాదా ?**
**- మా పాలక మండలి ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం.**
**- టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు**

తిరుపతి, ఆగస్టు 26/ఎల్లో సింగం

తిరుమల పవిత్రతను కాపాడుతూ, సప్తగిరులను ఆనుకుని ఉన్న భూములను అన్యాక్రాంతం కానివ్వమని, ఆ భూమిని భక్తుల సౌకర్యాల కోసం వినియోగించనున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీ ఆర్ నాయుడు తెలిపారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి అతిథి భవనంలో మంగళవారం సాయంత్రం టీటీడీ ఛైర్మన్, బోర్డు సభ్యులు జి.భాను ప్రకాష్ రెడ్డి, డాలర్స్ దివాకర్ రెడ్డి, శ్రీమతి పనబాక లక్ష్మి, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మంలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. టిటిడి మీద చేస్తున్న విష ప్రచారపు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. హిందూ బంధువులకు మీడియా ద్వారా వాస్తవాలు తెలియజేస్తున్నా%ౌ2008లో పిపిపి ద్వారా 30.32 ఎకరాల టూరిజం ల్యాండ్ ను దేవలోక్ కు ఇవ్వాలని ఎంవోయూ చేసుకున్నారు. 2011న ఇంటర్నేషనల్ బెడ్డింగ్ ప్రాసెస్ ద్వారా ఎల్.ఓ.ఐ ద్వారా దేవలోక్ కేటాయింపు, 2014న ఆ భూమిని దేవలోక్ కు టూరిజం శాఖ కేటాయింపు, 2021 ఏడాదిలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్విరాన్ మెంట్ క్లియరెన్స్ ఇవ్వగా, గత ప్రభుత్వం 20 ఎకరాల భూమిని ముంతాజ్ హోటల్ కు, మరో 5 ఎకరాలు మేడా ప్రాజెక్ట్ కు కేటాయించారని తెలిపారు. ముంతాజ్ హోటల్ కు భూములు కేటాయించడంపై అప్పట్లో పెద్ద ఎత్తున హిందూ సంఘాలు ధర్నాలు, నిరసనలు చేపట్టారని గుర్తు చేశారు.18.11. 2024 లో టిటిడి బోర్డు రెండో అంశం క్రింద సదరు అంశాన్ని చర్చించి ముంతాజ్ హోటల్ కు ఇవ్వడం సబబు కాదని తీర్మానం చేసి గవర్నమెంట్ కు పంపామన్నారు. మార్చి 21న ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల వచ్చిన సందర్భంలో ఈ అంశంపై చర్చించి సదరు 25 ఎకరాలతో పాటు మిగిలిన భూములను కలిపి మొత్తం 50 ఎకరాల భూమిని టిటిడి తీసుకోవాలని నిర్ణయించిందన్నారు. ముంతాజ్ హోటల్ వారితో స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబు సంప్రదింపులు చేసి మరోచోట రోడ్డుకు అటు వైపు స్థలం కేటాయించేందుకు అంగీకరించేలా ఒప్పించారని తెలిపారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ఇప్పటికే రూ. 30 కోట్లు ఖర్చు చేశామని మొండికేయడంతో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని స్థలం మార్పిడికి అంగీకరించేలా చేసారన్నారు. దీనికి సంబంధించి స్థలం మార్పిడి అంశం ప్రాసెస్ లో ఉండగానే కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగా రోజుకో విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.టూరిజం ల్యాండ్ ను ముంతాజ్ హోటల్ కు కేటాయించింది మీ పాలనలో కాదా అని టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు ప్రశ్నించారు. టిటిడి భూములను ప్రైవేట్ వాళ్లకు ఇచ్చింది మీరే కదా, టిటిడి భూములను మీ పాలనలో ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకపోతే ఈ రోజు ఈ సమస్యే ఉండేది కాదు కదా, తప్పులన్నీ మీరు చేసి సిబిఐ విచారణ కోరడం హాస్యాస్పదం అని తెలిపారు..ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులను ఒకటే



కోరుతున్నా, నూతన పాలక మండలి వచ్చాక భక్తుల సౌకర్యాలు కల్పించాలనే ధ్యాస తప్ప మరో ఆలోచనే తమకు లేదని, అయినా టిటిడి మీద స్వప్రయోజనాల కోసం విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. నిజమైన శ్రీవారి భక్తులు ఎవరూ పదే పదే తిరుమల పవిత్రను పలుచన చేసి మాట్లాడరని హితవు పలికారు.దేవలోక్ యాజమాని అజయ్ కుమార్ ను బెదిరించి సదరు స్థలాన్ని స్వాధీనం చేసుకున్నది వాస్తవం కాదా అన్నారు. అజయ్ కుమార్ సైతం అప్పటి బెదిరింపులపై ఫిర్యాదు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. అజయ్ కుమార్ అప్పట్లో ఫిర్యాదు చేసిన ప్రతులను మీడియాకు పంపిణీ చేశారు.రోడ్డుకు ఎదురుగా ఉన్న భూమిని టూరిజం శాఖకు కేటాయించేందుకు తాజా టిటిడి బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. టిటిడి బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వ ఆమోదం కోసం పంపామన్నారు. టిటిడి బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వ ఆమోదం కోసం పంపామన్నారు.దీనికి సంబంధించిన ఫైల్ ప్రాసెస్ లో ఉందన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా సదరు అంశంపై భూమన కరుణాకర్ రెడ్డి రోజుకో విధంగా వక్రీకరించి మాట్లాడుతున్నారన్నారు.టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, 2019 నుండి 2024 వరకూ హిందూ వ్యతిరేక ప్రభుత్వం రాజ్యమేలిందని, శ్రీవారి పరకామణిలో అవినీతి జరిగితే దొడ్డిదారిన లోక్ అదాలత్ లో కేసు పరిష్కరించుకోవడం చూస్తే వారి చిత్తశుద్ధి ఏపాటితో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పరకామణిలో అవినీతి కేసును తిరిగి దర్యాప్తు చేయిస్తామన్నారు. రాజకీయ నిరుద్యోగిగా మారిన టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తన నోటిని అదుపులో పెట్టుకోవడం మంచిదని హితవు పలికారు.బోర్డు సభ్యులు డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, ముంతాజ్ హోటల్ అంశం తెర మీదకు తెచ్చిందే గత ప్రభుత్వం హయాంలో అని తెలిపారు. దేవలోక్ యజమాని అజయ్ కుమార్ తన వద్దకు వచ్చి వారి బాధ వెళ్లగక్కున్నారన్నారు.బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి మాట్లాడుతూ, ప్రతిపక్షాలు టీటీడీ బోర్డుపై ఎటువంటి ఆరోపణలూ చేసే అవకాశం లేక వారి పాలనలో జరిగిన తప్పులను ప్రస్తుత బోర్డు చేసినట్లు బురద చల్లుతున్నారన్నారు. టిటిడి ఛైర్మన్, పాలక మండలి భక్తులకు విశేష సేవలు అందిస్తుందని చెప్పారు.

## మట్టి గణపతి ప్రతిమలే మేలు పూజకు మేలు..

### డీఎస్పీ జి. భవ్య రెడ్డి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

వినాయక చవితి పండుగ దినాన్ని మట్టి ప్రతిమలతో పూజా కార్యక్రమాలను నిర్వహించటమే మేలని, అలాగే మట్టి వినాయక ప్రతిమలు పర్యావరణ హిత మని బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యరెడ్డి అ న్నారు.మంగళవారం రోటరీ క్లబ్ ఆధ్వ ర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమ లను పంపిణీ కార్యక్రమాన్ని మూడవ రోజు రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రా జు, రోటరీ క్లబ్ అధ్యక్షులు వారణాశి శ్రీ హరి కొనసాగించారు. ఈ సందర్భంగా డీఎస్పీ భవ్యరెడ్డి కి మట్టి వినాయక ప్ర తిమను అందజేసి పర్యావరణ పరిరక్ష ణకు రోటరీ చేస్తున్న కృషికి సహకారా న్ని అందించాలని వారు కోరారు.అనం తరం కార్యాలయ సిబ్బందికి, పట్టణ సీ ఐ కటకం సతీష్ కుమార్, రూరల్ సీఐ నారాయణరావు, ఎస్ఐ రమేష్ లతో పాటు పోలీస్ సిబ్బందికి మట్టి ప్రతిమ లను అందజేశారు.ప్రముఖ కంటి వై ద్యులు ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎథిక్స్ కమిటీ సభ్యులు డాక్టర్ కే వి అప్పారావు కి మట్టి ప్రతిమను అందిం చి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సం దర్భంగా జె సి రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పర్యావరణ హితాన్ని కోరు తూ



మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్నామని ఈ సంవత్సరం 50 వేల రూపాయలతో 5 వేల మట్టి ప్రతిమల ను బొబ్బిలి,రామభద్రపురం మండలా ల్లో పంపిణీ చేశామన్నారు.ఈ మట్టి ప్రతిమల సరఫరా పంపిణీకి సహకారం అందించిన రొటేరియన్ బొబ్బిలి ఎస్టీవో పి వి పద్మనాభం కు వారు కృతజ్ఞతలు తెలియజేసారు. ప్రజాప్రతినిధులకు,అధి

## 20 సంవత్సరాలుగా మట్టి వినాయకులు పంపిణీ

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

స్పార్క్ సొసైటీ,విజయనగరం సౌజన్యం తో పి.వి పద్మనాభం ఉపఖజానాధికారి, బొబ్బిలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా బి .ఆర్.అంబేద్కర్ చేతుల మీదుగా విజయనగరం మీడియా ప్రతినిధులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, అప్పారావు, కేజే శర్మ తదితరులు పాల్గొ న్నారు.2005 విజయనగరంలో ప్రారం భించిన మట్టి గణపతి విగ్రహాలను పం పిణీ నిరాటంకంగా 20 సంవత్సరాల పా టు సాగడం,ఎంతోమందికి స్ఫూర్తినివ్వ డం వెనుక మీడియా కృషి మరువలేని దని అన్నారు. అనునిత్యం ప్రజా సేవ లో, వార్తలు సేకరణలో నిమగ్నమయ్యే మీడియా ప్రతినిధులకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.



## లింగ నిర్ధారణ నిషేధ చట్టం పై అవగాహన సదస్సు.

### డిప్యూటీ. హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ



కలికిరి ఎల్లో సింగం ప్రతినిధి:-

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పై మహిళా సంఘ సభ్యులకు, స్వచ్ఛ%శీ%ద టీచర్స్, వి. ఓ లకు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ,డి ఎమ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. మండలం కేంద్రం లోని ఎమ్. పి. డి. ఓ కార్యాలయం లో నిర్వహిస్తున్న ఉల్లాస్ శిక్షణ లో హాజరైన సభ్యులకు ఎమ్. పి. డి. ఓ మహమ్మద్ రియాజ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెచ్. ఈ. ఓ మహమ్మద్ రఫీ మాట్లాడుచు గర్భం లో ఉన్న పిండం యొక్క లింగం ఆడ లేక మగ అని తెలుసుకోవడం చట్టరీత్య నేరం ఇందుకు సహకరించిన గర్భవతికి, వైద్యులకు లేక ఇతర కుటుంబ సభ్యులకు, ప్రోచ్చహించిన వారికి చట్టరీత్య జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా అమలు చేస్తారణి అన్నారు. గర్భం తో ఉన్నపుడు స్కానింగ్ అనేది కేవలం పిండం యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికిడిప్యూటీ హెచ్. ఈ. ఓ మహమ్మద్ రఫీ మాట్లాడుచు గర్భం లో ఉన్న పిండం యొక్క లింగం ఆడ లేక మగ అని తెలుసుకోవడం చట్టరీత్య నేరం ఇందుకు సహకరించిన గర్భవతికి, వైద్యులకు లేక ఇతర కుటుంబ సభ్యులకు, ప్రోచ్చహించిన వారికి చట్టరీత్య జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా అమలు చేస్తారణి అన్నారు. గర్భం తో ఉన్నపుడు స్కానింగ్ అనేది కేవలం పిండం యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి మాత్రమేణని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్. ఈ. ఓ కరీముల్లా, ఏ. పి. ఎమ్ దేవసేన, ఎస్. ఎస్. ఏ కోఆర్డినేటర్ శంకర, సి. డి. పి. ఓ భారతి, అంగన్వాడీ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణహితంగా వినాయక చవితి జరుపుకోవాలి

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి

**-అర్బన్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**- మట్టి విగ్రహాలనే పూజించాలని విజ్ఞప్తి**



అనంతపురంఎల్లో సింగం ప్రతినిధి:

ప్రజలంతా పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సకలశుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని కోరుకున్నారు. వినాయకుడి ఆశీస్సులతో అనంతపురం నియోజకవర్గంలో పాటు రాష్ట్రం అభివృద్ధి వైపు పయణించాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలన్నారు. అందరికీ సంతోషాన్ని కలిగించే వినాయక చవితి పండుగ... పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసేటప్పుడు, అలాగే నిమజ్జనం సమయంలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసులు కూడా పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# రోడ్ ఎక్కిన వీర సాగరం చెరువు

## చెరువు నీరు రోడ్డుపైకి రావడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

**- కాలువ పూడిక తొలగించకపోవడంతో రోడ్డుపైకి చెరువు నీరు**

**- ఓ మాజీ ప్రజాప్రతినిధి ఇంటిముందు కూడిక తొలగించేందుకు చొరవ చూపని అధికారులు**





శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో నిన్న మొన్నటి వరకు కొద్దిపాటి వర్షానికే పంచాయతీ కార్యాలయం ఎదురుగా కొద్దిపాటి చెరువుల తయారయ్యేది వరుస కథనాలకు స్పందించిన అధికారులు వర్షపు నీరు పోయేందుకు మార్గం ఏర్పాటు చేయగ కొత్తవలస విజయనగరం ప్రధాన రహదారిలోని స్మశాన వాటిక ఎదురుగా కాలువ పూర్తిగా పూడ్చుకుపోవడంతో వర్షపు నీరు రోడ్డు పైకి వచ్చి అటుగా ప్రయాణాలు సాగించేవారు తీవ్ర ఇబ్బంది పడుతున్నామని దానిని కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీ అధికారులు కాలువలో పూడికను తొలగించి వర్షపు నీరు రోడ్డు పైకి రాకుండా చూడాలని అలా చేసినట్లయితే అటుగా రాకపోకలు సాగించే వారికి ప్రజా ప్రతినిధులకు అధికారులకు వర్షపు నీటిలో రాకపోకలు సాగించే సమస్య నుండి ఉపశమనం కలుగుతుందని స్థానిక వ్యాపారులతో పాటు అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు కోరుతున్నారు మరోపక్క పంచాయతీ అధికారుల పనితీరుపై కూడా ప్రజలు పెదవి విరిస్తున్నారు రాజకీయ పలుకుబడి లేని వారిపై కొరడా జుపించేందుకు ఉత్సాహం చూపించే అధికారులు ఆ పూడికను తొలగించేందుకు ఎందుకు ప్రయత్నించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు మరి సమస్యను ఈ వర్షాకాలంలో పరిష్కరిస్తారో లేక ఇలానే ఇంకో నాలుగు వదిలేస్తారో వేచి చూడాలా వేటి చూడాల్సి ఉందని ప్రజలు అంటున్నారు

# అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ.....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:

మండలంలోని జగన్నాథపురం గ్రామ పంచాయతీలో అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ప్రతినిధి బొద్దల పద్మ సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రౌతు తిరుపతిరావు చేతుల మీదుగా గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా కార్డులపై నాయకుల ఫోటోలు ముద్రించ కుండా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధి కార ముద్రతోనే స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేయడం ముఖ్యమైన మార్పు అ ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తీ సుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసి స్టెంట్ పుష్ప, రేషన్ డీలర్ టి.అరుణ కుమారి, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కనిమెరకల గౌరమ్మ, రమణమూర్తి , సూర్యనారాయణ, పొట్నూరు గణపతి రావు, ఉరిటి శంకర్రావు,తెంటు రాంబా బు,పొట్నూరు అప్పారావు, పప్పల గ ణేష్, గొంగాడ వేణుగోపాల్ ,సారికి అ ప్పారావు,రాంబార్కి గోపాలం, మంతిని సత్యం మరియు పంచాయతి సభ్యులు పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణలో పాల్గొన్నారు..

# వేమిరెడ్డి దంపతుల ఆత్మీయ విందులో మంత్రి అనగాని సత్యప్రసాద్



రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ నెల్లూరు మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గార్లు అందించిన ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మంత్రితో పాటు నెల్లూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్ష ఎన్నికకు సంబంధించి త్రిసభ్య కమిటీలో సభ్యులైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, రాష్ట ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మెన్ డూండి రాకేష్ గార్లు వేమిరెడ్డి దంపతులను కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతం మరియు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మంత్రి నారాయణ, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, ఎమ్మెల్యేలు ఇంటూరు నాగేశ్వర రావు, కాకర్ల సురేష్ గార్లు చర్చించుకున్నారు. ఈ భేటీలో రాష్ట వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, రాష్ట పర్యావరణ కార్పొరేషన్ ఛైర్మెన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కార్పొరేషన్ ఛైర్మెన్ జెడ్ శివప్రసాద్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థికి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 50 వేల ఆర్థిక సహాయం



అసలే పేద కుటుంబం. తండ్రి దివ్యాంగుడు. పేదరికంతో కుటుంబ పోషణ గడపడం కష్టం గా మారిన కుటుంబానికి విపిఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఇందుకూరుపేట మండలం గంగపట్నం పల్లిపాళెం గ్రామానికి చెందిన పొన్నవాడ ప్రమోద్ కుమార్ అనే విద్యార్థికి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నెల్లూరు నగరంలోని విశ్వ సాయి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ %వీూజ% గ్రూప్ లో విద్యనభ్యసించే ప్రమోద్ కుమార్ కు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫీజు ఖర్చులకు గాను గత సంవత్సరం విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అంద చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫీజు పుస్తకాలు రైతుల ఖర్చులకు గాను విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

# విశాఖ రేంజ్ డీఐజీ ని కలిసిన

## ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం :ఎల్లో సింగం ప్రతినిధి:

ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టిని మంగళవారం కలిశారు. విశాఖలో డిఐజి ని కలిసి పార్వతిపురం జిల్లాలో పోలీస్ స్టేషన్ల లో మౌలిక వసతులు కల్పనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ముఖ్యంగా పార్వతీపురం పట్టణంలోని పోలీస్ స్టేషన్ అభివృద్ధి చేసి ఆధునిక వసతులు కల్పించాలని కోరారు. పాత పోలీస్ స్టేషన్ల స్థానంలో కొత్త మోడరన్ పోలీస్ స్టేషన్ల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ లకు అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రతిపాదనపై డిఐజి సానుకూలంగా స్పందించారు.

# రాష్ట్ర ప్రజలకు వినాయక చతుర్థి శుభాకాంక్షలు

## మంత్రి అచ్చెన్నాయుడు

రాష్ట్ర ప్రజలకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వినాయక చతుర్థి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజలంతా ఐకమత్యం, ఆనందంతో గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మన రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తూ, ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రుత్వం, సమగ్ర అభివృద్ధి నెలకొనేలా ఈ పండుగ తోడ్పడాలని అన్నారు. ఈ వినాయక చవితి అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతలకు ఈ పండుగ ప్రతీక అని, ప్రతి ఇంటి నుంచీ మొదలుకొని ప్రతి వీధి వరకు ఈ పండుగ ఆనందోత్సాహాలను పంచుతుందని అన్నారు. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం, విజయానికి దారికొల్పే దేవుడని ప్రజలందరూ గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం గణపతి నిమజ్జనాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలని, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించటం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అలాగే ప్రజలు సంతోషం, శాంతి, అభివృద్ధి, ఐశ్వర్యాలతో నిండిన కొత్త ఆరంభాలు సాధించాలని, విఘ్నేశ్వరుడు అందరికీ శక్తి, ధైర్యం ప్రసాదించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

# ప్రజలు వాతావరణ పరిస్థితుల రీత్యా అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే, మిరియాల శిరీషదేవి విజయ్ భాస్కర్



**రంపచోడవరం ఆగస్టు 26 (ఎల్లో సింగం ప్రతినిధి):** ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నియోజకవర్గం ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం శిరీషదేవి విజయ్ భాస్కర్ అన్నారు. ఈ మేరకు ఆమె సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబివాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రానున్న రెండు రోజులపాటు అరకు, పాడేరు సహా అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.బివర్షాల కారణంగా జలప్రవాహాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండొచ్చన్నారు. బిప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర కారణాలు తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వర్షాల సమయంలోపొంగిపొర్లే వాగులు, వంతెనలు దాటకుండా ఉండాలన్నారు.విద్యుత్ తీగలు, పెద్ద చెట్లు దగ్గరగా వెళ్లరాదాని సూచించారు.బిఅలాగే కాచి చల్లార్చిన నీటిని తాగాలని కోరారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు.

# పౌరసరఫరాలో దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ “ఆళ్ళ”
### రంగన్నగూడెంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు




**బాపులపాడు (ఎల్లో సింగం ప్రతినిధి):** రాష్ట్రముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు దశ, దిశ నిర్దేశం మేరకు గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామములోని కమ్యూనిటీ హాలులో ఈరోజు ఉదయం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి ఆధ్వర్యాన ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యల్లో భాగంగా సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్ కార్డులు తయారు చేయటం జరిగిందని, స్మార్ట్ రేషన్ కార్డులో క్యు.ఆర్. కోడ్ పొందుపరచటం వలన రేషన్ తీసుకోగానే కేంద్ర జిల్లా కార్యాలయానికి సమాచారం అందుతుందని ఈ కార్డు ఒక గుర్తింపు కార్డుగా కూడా పనిచేస్తుందని అన్నారు. ఉద్యోగరీత్యా గాని, చదువు రీత్యా గానీ రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా చౌకధరల దుకాణం నుంచి సరుకులు పొందే సౌలభ్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని అన్నారు. కృష్ణాజిల్లాలో 5,17,825 స్మార్ట్ రేషన్ కార్డులు, బాపులపాడు మండలంలో 27,300 స్మార్ట్ రేషన్ కార్డులు, రంగన్నగూడెం గ్రామంలో 1,009 స్మార్డ్ రేషన్ కార్డులు తొలివిడతలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకుని నిరుపేదలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ సరుకులను తమ కుటుంబ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, డైరెక్టర్ సముద్రాల రామయ్య, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, గ్రామ టి.డి.పి. అధ్యక్షులు పల్లగాని వీరాంజనేయులు, గ్రామ ప్రముఖులు కసుకుర్తి వెంకట నరసింహారావు, కొలుసు సాంబశివరావు, పంచాయితీ కార్యదర్శి పి.కృష్ణకాంత్, గ్రామ రెవిన్యూ అధికారి ఎస్.సుబ్బయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ జె.రామకృష్ణ, రేషన్ డీలర్ మాతంగి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**సీతంపేట ఆగస్ట్ 26(ఎల్లో సింగం)** విఙ్నాలు తొలగించి కార్యసాధనకు కర్తవ్యాన్ని బోధించే వినాయకుని పూజలను అందరూ సంతోషంగా కుటుంబ సమేతంగా నిర్వహించుకోవాలని పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకజయకృష్ణ పేర్కొన్నారు. సకల శుభాలకు ఆదిదైవం వినాయకుని చవితి సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు మంగళవారం తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.

# రంపచోడవరం నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్



**రంపచోడవరం ఆగస్ట్ 26(ఎల్లో సింగం)** విఙ్నాలు తొలగించి కార్యసాధనకు కర్తవ్యాన్ని బోధించే వినాయకుని పూజలను అందరూ సంతోషంగా కుటుంబ సమేతంగా నిర్వహించుకోవాలని రంపచోడవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబు రమేష్ పేర్కొన్నారు. సకల శుభాలకు ఆదిదైవం వినాయకుని చవితి సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు మంగళవారం తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా సూచించారు.

# ప్రకాశం జిల్లా మరియు కొండేపి నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్..**



విఘ్నాలను తొలగించి జ్ఞానం ప్రసాదించే దేవుడు విఘ్నేశ్వరుడు. సాధ్యమైనంత వరకూ భక్తులంతా మట్టి గణపతి ప్రతిమలకు ప్రాధాన్యత ఇవ్వాలని,పర్యావరణాన్ని కాపాడాలని కోరుకుంటూ ప్రకాశం జిల్లా మరియు కొండేపి నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు. ఆవిఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఈ వినాయక చవితి ప్రజల జీవితాల్లో మరిన్ని సుఖ:సంతోషాలు తీసుకురావాలని మనఃస్పూర్తిగా కోరుకుంటు ఆ మహాగణపతి ఆశీర్వాదంతో ఎటువంటి విఘ్నాలు లేకుండా ఆ గణపతి చూడాలని కోరుకుంటున్నానని అజీమ్ అన్నారు.?పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొనే పండుగ వినాయక చవితి అని, ప్రజలంతా పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు, తమ ఆరోగ్యం,భద్రత పట్ల శ్రద్ధ వహించాలని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ కోరారు.

# 46వ డివిజన్, కణపాక పరిధిలో మట్టి వినాయక ప్రతిమలు వినాయక వ్రత కల్పం పుస్తకాలు పంపిణీ



**విజయనగరం: (ఎల్లో సింగం ప్రతినిధి):** వినాయక చవితి సందర్భంగా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 46వ డివిజన్, కణపాక పరిధిలో మట్టి వినాయక ప్రతిమలు మరియు వినాయక వ్రత కల్పం పుస్తకాలు పంపిణీ చేసిన పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మాతా బుజ్జి మరియు 46 డివిజన్ టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి భీమునిపట్నం సుకన్య. ఈ కార్యక్రమంలో అట్టడ శ్రీను, సూరిబాబు, నాని, బుజ్జి, విజయ్, వినయ్, అప్పలస్వామి, రాము, శివ మరియు కూటమి పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కుందేరు వాగు వాస్తవ భౌగోళిక స్థితిగతులపై నివేదిక సిద్ధం చేయండి

**- కుందేరు ఆధునికీకరణకు ప్రత్యేక ప్రణాళిక**

**- ఎమ్మెల్యే ఎమ్ ఎమ్ కొండయ్య**

**- వివిధశాఖల అధికారులతో కుందేరు వాస్తవ స్థితిగతులపై సమీక్ష.**



,చీరాల(ఎల్లో సింగం ప్రతినిధి):
జిల్లాలో సహజసిద్ధంగా ఏర్పడి ,,,చీరాల,వేటపాలెం ప్రాంతాల అనుసంధానంగా ప్రవహిస్తున్న కుందేరు వాగు ఆధునీకరణ పై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు చీరాల ఎమ్మెల్యే %వీవీ%కొండయ్య తెలిపారు.చీరాల పట్టణంలోని రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో చీరాల %=ఖా% చంద్రశేఖర్ నాయుడు అద్యక్షతన కుందేరు ఆధునికీకరణ,వాస్తవ భౌగోళిక పరిస్థితులపై ఎమ్మెల్యే ఎమ్ ఎమ్ కొండయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో కుందేరు వాస్తవ స్థితిగతులపై అధికారులతో ఎమ్మెల్యే కొండయ్య సుదీర్ఘంగా చర్చించారు .ఈక్రమంలోనే కుందేరు భౌగోళిక స్థితిగతులపై నివేదిక సిద్ధం చేయాలనీ అధికారులను అయన ఆదేశించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ సహజసిద్ధంగా ఏర్పడిన కుస్రు కాలువ ఒక్కనొక సమయంలో నియెజకవర్గ ప్రజలతో పాటుగా జిల్లాలోని అనేక ప్రాంతాల ప్రజలకు రైతులకు ఎంతో ఉపయెగకరంగా వుండేదన్నారు .కాలక్రమేపి అనేక ప్రాంతాలలో కుందేరు ను అసంబద్ధంగా పూడ్చివేయడం ,ఆక్రమణలు చేయడం ,వ్యర్ధాలు వేయడం వంటి అనేక కారణాల వల్లనా కుందేరు తన సహజసిద్ధమైన ఔనత్యాన్ని, ఉనికి కోల్పోయిందన్నారు .ఫలితంగా మురికి కూపంగా మారిపోయిందన్నారు .గతంలో అనేక వరదలు ,బారి వర్షాల నుంచి మన ప్రాంత ప్రజలను కాపాడిన చరిత్ర కుందేరుకుందన్నారు .అయితే నాటి పరిస్థితులకు బిన్నంగా నేడు కుందేరు వాగుందన్నారు .ముఖ్యంగా ఈపూరుపాలెం పాలెం స్ట్రయిట్ కట్ ,వేటపాలెం స్ట్రయిట్ కట్ కాలువల వద్ద కుందేరు వాగును పూర్తిగా మూసివేశారన్నారు .తద్వారా కుందేరు లో నీటి ప్రవాహం లేక ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి ,,అపరిశుభ్రంగా మారిందన్నారు .ఈక్రమంలోనే కుందేరు కాలువను తిరిగి ప్రజాప్రయెజనార్ధం తీర్చిదిద్దాలనే ఉదేశ్యంతో ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో కుందేరు అంశం పై చర్చించామన్నారు.ఈనేపథ్యంలోనే అధికారులతో మొదటిగా సమీక్ష నిర్వహించామని ,,సమావేశంలో అధికారులకు నియెజకవర్గంలోని కుందేరు వాగు వాస్తవ పరిస్థితులు ,నేటి భౌగోళిక హద్దులు,ఆక్రమణలు ,ఆధునికీకరణకు చేపట్టాల్సిన అంశాలతో ఓనివేదిక సిద్ధం చేయాలనీ ఆదేశించామన్నారు.తద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,,,కుందేరును అన్ని విధాలా అభింవృద్ధి చేసి ,,ప్రజలకు అన్ని విధాలా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం అధికారులతో మొదటి సమావేశం మాత్రమై నిర్వహించామని ,,, మరో రెండు సమావేశాలు అనంతరం పూర్తి నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతామని స్పష్టం చేశారు .

## కృష్ణుడి ఆలయంలో భారీ అన్న సమారాధన

**జోరు వానలో అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు**



రంపచోడవరం ఆగస్టు 26(ఎల్లో సింగం ప్రతినిధి):
శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలో ఉన్న శ్రీ కృష్ణుడి ఆలయం వద్ద మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆగస్టు 16 నుండి కృష్ణాష్టమి వేడుకలు కృష్ణుడి గుడి వద్ద కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. 16 నుంచి నేటి వరకు ప్రతిరోజు ఉత్సవాలు నిర్వహించి చివరి రోజు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ యాదవ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అదే రోజు సాయంత్రం కృష్ణుడు అవతారంలో ఉట్టుకొట్టే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతరం ఉత్సవాలు నిర్వహించి చివరి రోజున భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, శ్రీకృష్ణ యూత్ కమిటీ, గ్రామస్తులు మరియు పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## గుంటూరు మరియు తాడికొండ నియోజకవర్గం ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు..

**గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం..**



సకల దేవగణాలకు అధిపతి, అన్ని శుభకార్యాలలో తొలిపూజ అందుకొనే వినాయకస్వామి భాద్రపద మాసం చతుర్థి నాడు జన్మించినందున ఆ రోజును దేశ ప్రజలు వినాయకచవితిగా జరుపుకొంటారు.స్వాతంత్ర్య పోరాట సమయంలో ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించుటకు సామూహిక గణపతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టడంజరిగింది. విఘ్నేశ్వరస్వామిని ప్రార్థించడం వలన ఎలాంటి ఆటంకాలు లేకుండా సకల కార్యసిద్ధి జరిగి మనకు ఆనందమయ జీవితం ప్రాప్తించును.కనుక మట్టితో చేసిన విఘ్నేశ్వరస్వామిని నవరాత్రులు జిల్లా ప్రజలందరు ఇండ్లలోను సమూహికంగాను నిష్టతో పూజించి,ఈ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరుచూ గుంటూరు మరియు తాడికొండ నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి మట్టితో చేసిన విఘ్నేశ్వరస్వామిని నవరాత్రులు జిల్లా ప్రజలందరు ఇండ్లలోను సమూహికంగాను నిష్టతో పూజించి,ఈ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరుచూ గుంటూరు మరియు తాడికొండ నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు తెలిపిన గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం

## శ్రీ కోదండరామస్వామి దేవస్థానం అభివృద్ధికి పనులకు 125000 రూపాయలు విరాళం అందజేసిన పరుచూరి బ్రదర్స్

హనుమాన్ జంక్షన్ (ఎల్లో సింగం ప్రతినిధి):

బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులకు కీర్తిశేషులు పరుచూరి రాధాకృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారులు పరుచూరి వెంకట్రావు, పరుచూరి ప్రవీణ్ 125000 రూపాయలు, కందిమళ్ళ అచ్యుతానంద 10116 రూపాయలు, పొట్లూరి సీతారాం ప్రసాద్ 5116 రూపాయలు, బోప్పన సాంబశివరావు 25000 రూపాయలు, ముళ్ళపూడి సుధీర 10116 రూపాయలు, కోటగిరి జగన్మోహన్ రావు 50000 రూపాయలు విరాళాలు అందజేసినట్లు శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి శ్రీ



కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య తెలియజేశారు.ఈ సందర్భంగా పరుచూరి సుకన్య మాట్లాడుతూ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి పనులకు ఇప్పటివరకు 1988986 రూపాయలు వచ్చినట్లు తెలియజేశారు. అభివృద్ధి పనులకు ఇప్పటివరకు 90 శాతం పూర్తి అయ్యాయని, సంక్రాంతికి అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని, విరాళాలు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేవాలయంలో స్వామివారి నగలు, దేవాలయానికి సంబంధించిన విలువైన పత్రాలు భద్రపరచడానికి దేవాలయంలో లాఖరు, దేవాలయం భద్రత దృష్ట్యా 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పరుచూరి సుకన్య తెలియజేశారు.ఆలయ అభివృద్ధి పనులకు నిధుల సేకరణలో తమ వంతు సహకారాన్ని అందిస్తున్న, పొట్లూరి రాము, పరుచూరి ధన కోటేశ్వరరావు, పరుచూరి ప్రసాద్, పరుచూరి రామకృష్ణ లకు ఆమె

## ఎరువులు అధిక ధరలకు అమ్మిన వారిపై చర్యలు

**రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం**

రంపచోడవరం ఆగస్టు 26(ఎల్లో సింగం ప్రతినిధి)
మంగళవారం రాజవొమ్మంగి గ్రామంలో ఎరువుల షాపును ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో ఎక్కడైనా ఎరువులు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని లేనియెడల షాపులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఎపిఆర్ బాలికల ఆ శ్రమ స్కూలు కాలేజీని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఏజెన్సీలో ప్రతి ప్రభుత్వ కాలేజీలలో, హైస్కూలలో, ఆశ్రమ స్కూళ్లలో, పాఠశాలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు ఉపాధ్యాయులు పాఠాలు చెప్పాలని ఆయన అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిరోజు పక్కాగా మెనూ అమలు చేయాలని ఆయన అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ప్రతి నెల నిత్యవసర సరుకులు, కోడి మాంసం, గుడ్లు,పాలు, కూరగాయలు. వెండర్లు ఏ విధముగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. అదేవిధంగా ఉపాధ్యాయులు



విద్యార్థులకు ఏవిధముగా పాటలు చెబుతున్నది విద్యార్థులను ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడ్డతీగల మండలం దాకోడు గిరిజన ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు ఈఆశ్రమ పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, ఎంతమంది విద్యార్థులు ఉన్నది విద్యార్థులకు విద్యను ఏవిధంగా బోధించుచున్నది అదేవిధంగా ప్రభుత్వ నిబంధన ప్రకారం మెనూ ఏవిధంగా అమలు చేయుచున్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట తాసిల్దార్ ఏవి సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి చక్రధర్

## స్త్రీలా ఆర్థిక అభిరుద్ధికి కృషి చేసింది చంద్రబాబే

**రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

రంపచోడవరం(ఎల్లోసింగం ప్రతినిధి)
అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో రాష్ట్రా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీ అమలు చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మహిళకు ఉచిత ప్రయాణం రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రకారం సూపర్ సిక్స్ ప్రకారం ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారుఅలాగే రాష్ట్ర శిశువు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పై వైసీపీ




నాయకులు విమర్శించడం వైసీపీ నాయకలకు తాగదని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు

# ఆకస్మికంగా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎంపీ బైరెడ్డి శబరి

## సదరన్ క్యాంపుల్లో దివ్యాంగులను ఇబ్బంది పెట్టవద్దని ఈ ఎన్ టీ వైద్యులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సలహా



నంద్యాల ఎల్లో సింగం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులైన దివ్యాంగులందరికి సదరన్ క్యాంపుల ద్వారా మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చి నెలకు రూ. 6 వేల పెన్షన్ అందిస్తున్నారని, కొందరు ఈ ఎన్ టీ వైద్యుల అలసత్వం వల్ల సదరన్ క్యాంపుకు వచ్చిన దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారని, ఇలా చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం ఎలా నెరవేరుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సదరన్ క్యాంపుకు వచ్చే వికలాంగులను ఎందుకు తిప్పుకుంటున్నారని, స్లాబ్ బుక్ చేసుకోని ఆ తేదీననే వస్తే ఎందుకు పరీక్షలు చేయడం లేదని, కడప రిమ్స్ హాస్పిటల్ కు ఎందుకు రెఫర్ చేస్తున్నారని ప్రభుత్వ ఈ ఎన్ టీ డాక్టర్ ను ఎంపీ డాక్టర్ ప్రశ్నించారు. ఈ ఎన్ టీ విభాగంలో అవసరమైన ఆధునిక ఆడియో పరికరాలకు ఎంపీ నిధులు కేటాయిస్థానని, వారిని ఇబ్బంది పెట్టవద్దని, దివ్యాంగులను మీరు ఇబ్బంది పెడితే ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందని, జాగ్రత్తలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనలు చేశారు.ఎంపీ శబరి వెంట ఆసుపత్రిలో మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మదన్ మోహన్, ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటకృష్ణ, ఈ ఎన్ టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జై బాకౌశల్, డాక్టర్ సాహెల్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, రైల్వే జోనల్ వినియోగదారుల మెంబర్ ఎ. వెంకటరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# డోన్ పట్టణ ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి

ఉమ్మడి కర్నూలు జిల్లా
డోన్ ఆగస్ట్ 26 ఎల్లో సింగం

వినాయక చవితి పండగ సందర్భంగా గ్రామాల్లో వినాయక విగ్రహాలు పెట్టి మండపాలు ఏర్పాటు చేసేవారు ముందస్తుగా ఆంధ్రప్రదేశ్ పోలీసు వెబ్ సైట్ %స్త్రుఅవంస్త్రబర్ఘుజ.అవ్% లో పూర్తి వివరాలు నమోదు చేసుకోనవలెను. అలా నమోదు చేసుకున్న వాటిని అన్ని సక్రమంగా ఉన్నయెడల వాటిని ఆన్లైన్ నందు పోలీస్ వారు పర్మిషన్ ఇస్తారు.పర్మిషన్ ఇచ్చిన తరువాత విగ్రహ కమిటీ వారు ఆన్లైన్ నందు క్యూఆర్ కోడ్ ప్రింట్ తీసి గణేష్ మండపాల దగ్గర కనపడేటట్లు లామినేషన్ చేసి ఉంచవలెను. పోలీస్ వారు సందర్శించి ఆన్లైన్ నందు స్కాన్ చేసి ఫొటోస్ ఆన్లైన్ నందు అప్లోడ్ చేస్తారు.డోన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలలో 3వ రోజు నిమ్మజ్జనం చేయవలెను మరియు డోన్ టౌన్ లో 5 వ రోజు నిమజ్జనం చేయవలెను.ఎటువంటి డీజే లకు అనుమతి లేదు.

ప్రతి మండపం దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

వినాయక మండపాలు దగ్గర ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా చూసుకోవాలి. వినాయక మండపాలు రోడ్డు కు అడ్డంగా ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఏర్పాటు చెయ్యరాదు.

ప్రతి విగ్రహం దగ్గర రోజు 24ఐ7 ఎవరో ఒకరు బాధ్యత కలిగిన వ్యక్తి ఉండేలా కమిటీ సభ్యులు చూసుకోవాలి.

పోలీస్ వారు, వినాయక కమిటీ వారు నిర్ణయించిన రూట్ నందు మాత్రమే ఊరేగింపు గా తీసుకొని వెళ్ళాలి.

నిమ్మజ్జనం జరుగు ప్రదేశలలో చిన్నపిల్లలు, మహిళలు మరియు వృద్దులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఎటువంటి గొడవలు, అల్లర్లు జరగకుండా విగ్రహ కమిటీ వారు జాగ్రత్తగా చూసుకోవాలి.వినాయక నిమజ్జనం రోజున ఆర్గనిజర్స్, యూత్, లీడర్స్ అందరూ పోలీస్ వారికి సహకరించి నిమజ్జనం లో ఎలాంటి గొడవలు లేకుండా ఈ సంవత్సరం ప్రశాంతంగా జరిగే లాగున అందరూ సహకరించాలి..మండపం దగ్గర కానీ, ఊరేగింపు సమయంలో ఎవరైనా గొడవలు చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి అని పోలీసు వారు తెలిపారు.

# నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడికి

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డోన్ బిజెపి నాయకులు



ఉమ్మడి కర్నూలు జిల్లా
డోన్ ఆగస్టు 26 ఎల్లో సింగం

నంద్యాల బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధుకి డోన్ బీజేపీ నాయకులు విశ్వకర్మ ఇంప్లిమెంట్ మెంబర్ ఆర్మీ రామయ్య, %చీ ఐచీ% కన్వీనర్ అరబోల్ నాగరాజు, నంద్యాల జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ అరబోల్ వీరేష్,యువ నాయకుడు రాజపుత్ కమలేష్ , రమేష్ , కె సి మద్దిలేటి , దామోదర్ నాయుడు, లక్ష్మి నారాయణ , ఉమ్మజి , రామచంద్ర నాయుడు పలువురు నాయకులు కార్యకర్తలు కలిసిజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పశు వైద్యాధికారి రేవంత్‌పై రైతుల ఆగ్రహం

## వెంటనే సస్పెండ్ చేయాలంటూ డిమాండ్

- రెండు ఏళ్లుగా డ్యూటీకి హాజరు లేకపోవడంతో పశు వైద్య సేవల పతనం
- పాడి గ్రామ రైతులు రేవంత్‌పై ఫిర్యాదు..
- పశువులు చనిపోవడంపై తీవ్ర ఆందోళన
- న్యాయం కోసం రైతుల పోరు, వైద్యాధికారి నిర్లక్ష్యంపై గుండెల్లో నిప్పులు
- రేవంత్‌పై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని అధికారులు హామీ
- పశువుల కోసం కొత్త వైద్యుడి నియామకం

దేవీపట్నం ఆగస్టు 26 (ఎల్లో సింగం ప్రతినిధి):

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట పశు వైద్యశాలలో వైద్యాధికారిగా పనిచేస్తున్న రేవంత్ ను వెంటనే విధుల నుంచి తప్పించి సస్పెండ్ చేయాలని ఇందుకూరు పాడి గ్రామ రైతులు గ్రామ ప్రజలు, ఆదివాసి మండల కార్యదర్శి పారా లీగల్ వాలంటీర్ య లగాడ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు గత రెండు సంవత్సరంల పైగా డాక్టర్ విధులకు ధైర్వాజరవుతూ సక్రమంగా జీతాలు తీసుకుంటున్నారుఅని కిందిస్థాయి సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్లు నామమాత్రపు చికిత్సను పశు వులకు అందిస్తున్నారు, పూర్తిస్థాయిలో పశువులకు ఇన్సూరెన్స్ కానీ వ్యాక్సినేషన్ కానీ మందులు గాని పూర్తిగా అందించలేకపోవడం దీనివల్ల పశువులు చనిపోతున్నాయి దీనికి కారణమైన పశువుల ఆసుపత్రి డాక్టర్ను సస్పెండ్ చేసి వీరి స్థానంలో మరొక డాక్టర్ను నియమించి లి అని దీనిపై ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారికి కంప్లైంట్ ఇవ్వగా పశు సంచాలకులు ఏడి బాబురావు విచారణ కై ఇందుకూరుపేట గ్రామం రావడం జరిగినది ఇందుకూరు గ్రామం నుంచి సుమారు 15 మంది పాడి రైతులు వచ్చి వాంగ్మూలం ఇవ్వడం జరిగింది అసలు డాక్టర్ ఎవరో మాకు తెలియదు అని రెండు సంవత్సరాలు పైగా కనబడుటలేదని పశువులకు సరైన చికిత్స అందించడం లేదని వెంటనే వేరొక డాక్టర్ను నియమించాలని ఫిర్యాదు చేశారు అనంతరం ఏడి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇందుకూరు పాడి గ్రామ రైతులకు న్యాయం చేస్తామని రైతులు వైపు న్యాయం ఉందని వారి సాధక బాధలు అర్థం చేసుకున్నానని వైద్య అధికారి రేవంత్ పై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో సింబోతుల సత్యనారాయణ, ఓమ్మి అప్పలరాజు, కడుపుట్ల మురళి,దేవర మంగరాజు, దేవర చంద్రావు, నక్కిన రమణ, దేవర అప్పలరాజు, ఆదివాసి మండల కార్యదర్శి య లగాడ నాగేశ్వరరావు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు పడమట లక్ష్మణ్ గౌడ్



# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన తండ్రి కొడుకులు

విజయవాడ:
ఆగస్టు: 26: ఎల్లో సింగం న్యూస్



ప్రమాదవశాత్తు చేటుమీద నుండి పడిపోయి విజయ వాడ లోని కొత్త గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘంటసాల మండలం పూషడం గ్రామ వాస్తవ్యులు వల్లూరి కోటేశ్వరరావు అనే వ్యక్తికి ఆపరేషన్ కోసం అత్యవసరంగా %వాంజవ% బ్లడ్ 2 యూనిట్లు కావాలి అని వైద్యులు చెప్పగా, కోటేశ్వరరావు కుటుంబసభ్యులు మన అవనిగడ్డ బ్లడ్ డోనార్స్ గ్రూప్ నిర్వాహకులను సంప్రదించారు. చాలాకాలం నుండి మేము కూడా రక్తదానం చేస్తామని, ఎవరికైనా కావాలంటే చెప్పమని అడుగుతున్న ఒకప్పటి అవనిగడ్డ పంచాయతీ సానిటరీ ఇనస్పెక్టర్ పవన్ కుమార్ గారిని సంప్రదించగా ఆయన, ఆయన కుమారుడు కలిసి వెళ్లి రక్తదానం చేసి వచ్చారు. అవనిగడ్డ లో శానిటరీ ఇనస్పెక్టర్ గా పనిచేస్తున్న ఎవరికైనా కావాలంటే చెప్పమని అడుగుతున్న ఒకప్పటి అవనిగడ్డ పంచాయతీ సానిటరీ ఇనస్పెక్టర్ పవన్ కుమార్ గారిని సంప్రదించగా ఆయన, ఆయన కుమారుడు కలిసి వెళ్లి రక్తదానం చేసి వచ్చారు. అవనిగడ్డ లో శానిటరీ ఇనస్పెక్టర్ గా పనిచేస్తున్న సమయం నుండి మన అవనిగడ్డ బ్లడ్ డోనార్స్ వారు చేస్తున్న సేవలను గమనించిన పవన్ కుమార్ గారు నేడు ఆయన కుమారుడు చాణక్యతో కలిసి వెళ్లి రక్తదానం చేశారు. వారిరువురికి కోటేస్వరరావు కుటుంబసభ్యులు ధన్యవాదాలు

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in